# ఆదిలాబాద్ వార్త

అదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,

గురువారం 22, జూన్ 2023 | 8 పేజీలు


## సర్వమతాలు ఒకటేనని ప్రజలందరూ కలిసి ఉండాలి



2 లో..

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

*ఆదిలాబాద్, ప్రభాతవార్త:* దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఆధ్యాత్మిక దినోత్సవం సందర్భంగా తలమడుగు మండలం సుంకిడి పరిధిలో గల బౌద్ధ మత మహాధ్యాన మందిరంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ధ్యానం చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. సర్వ మతాలు ఒకటేనని ప్రజలందరూ కలిసి ఉండాలని విజ్ఞప్తి చేశారు.



2 లో..

ప్రొ.జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మంత్రి

# తెలంగాణ కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు ప్రొ.జయశంకర్

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :* తెలంగాణ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు జయశంకర్ సార్ అని రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు ప్రొఫెసర్ జయశంకర్ కల అని, సీఎం కేసీఆర్ ఆ కలను నిజం చేసి చూపించారని ప్రశంసించారు. నిర్మల్ పట్టణంలో ఆచార్య జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డితో కలిసి మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్ పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జయశంకర్ సార్ తెలంగాణే ఊపిరిగా శ్వాస ఉన్నంత వరకు తెలంగాణ కోసం ఉద్యమించారని ఆయన సేవలను స్మరించుకున్నారు. తెలంగాణ ఉద్యమ నిర్మాణంలో కేసీఆర్ వెన్నంటి ఉండి రాష్ట్ర సాధనలో భాగస్వాములయ్యారని కొనియాడారు.

**జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి బదావత్ సంతోష్**

# ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల భద్రతకు చర్యలు



2లో...

*మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త* జిల్లాలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు, సంబందిత పరికరాల భద్రతకు పూర్తి స్థాయి చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం ఈ.సి.ఐ.ఎల్ నుండి జిల్లాకు వచ్చిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లాలోని నస్పూర్ గల ఈ.వి.ఎం. గోదాములో భద్రపరిచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఈ.సి.ఐ.ఎల్, సంస్థ నుండి ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు, సంబంధిత పరికరాలు 253 బ్యాలెట్ యూనిట్లు, 185 కంట్రోల్ యూనిట్లు, 84 వివి. పాట్లు వచ్చాయని, వీటిని గోదాములో భద్రపర్చడం జరిగిందని తెలిపారు. గోదాము వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేసి ప్రత్యేక రక్షణ విభాగం ద్వారా గట్టి బందోబస్తు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

# సస్యశ్యామల తెలంగాణకు దేవుని కృప అవసరం

2 లో..



- జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి
- ప్రార్థన మందిరాల్లో ప్రత్యేక పూజలు

*ఉమ్మడి ఆదిలాబాద్ ప్రతినిధి ,ప్రభాతవార్త :* సస్యశ్యామల తెలంగాణకు దేవుని కృప అవసరమని జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అధ్యాత్మీక దినోత్సవ ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో జిల్లా కేంద్రంలోని పలు చర్చిలో మసీదుల్లో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో జిల్లా కేంద్రంలోని పలు చర్చిలో మసీదుల్లో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో జిల్లా అదనపు కలెక్టర్ రాజేశం, జిల్లా జడ్పి చైర్మన్ కోవలక్ష్మి, ఎమ్మెల్యే ఆత్రం సక్కులతో కలిసి హాజరయ్యారు.

-సురేష్ రెడ్డి కాళ్లు పట్టుకున్న శేజల్ సన్నిహితులు

2 లో..

# బిఆర్ఎస్ ఎంపి సురేష్ రెడ్డి కారును అడ్డుకున్న ఆరిజన్ డైరీ నిర్వహకురాలు శేజల్



*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త* ఆరిజన్ డైరీ నిర్వాహకురాలు శేజల్ బుధవారం ఢిల్లీలో బిఆర్ఎస్ ఎంపీ సురేష్ రెడ్డి కారును అడ్డుకొని తన బాధను వ్యక్తపరిచింది. ఒక ఆడపిల్ల నెలరోజులుగా నిరసన దీక్ష చేస్తున్న ఏ ఒక్కరూ పట్టించుకోవడం లేదని, బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య నన్ను లైంగికంగా వేధించాడని, నాకు న్యాయం చేయాలని అడిగితే బెదిరింపులకు పాల్పడు తూన్నరని తెలిపింది. అందరికి న్యాయం చేస్తున్నామనే తెలంగాణ ప్రభుత్వం నా గోడు మాత్రం వినిపించడం లేదని ఈ విషయాన్ని ఎందుకు పట్టించుకోవడం లేదని, ఒక ఆడ కూతు రుకు న్యాయం చేయలేకపోతుందని తన ఆవేదనను తెలిపింది.

2లో...

# అంతరాష్ట్ర సరిహద్దుల మధ్య భద్రత చర్యలపై ఎస్పీల సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పి సురేష్‌కుమార్

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :* తెలంగాణలోని కుమ్రం భీం ఆసిఫాబాద్, మహారాష్ట్రంలోని చంద్రపూర్ జిల్లాలుగా ఉన్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో సరిహద్దుల ద్వారా ఎలాంటి అవినీతి, అక్రమాలకు పాల్పడే వారిని అరికట్టాలని సమీపిస్తున్న తరుణంలో కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పి కె. సురేష్‌కుమార్ ఐపీసిఎస్ మరియు చంద్రాపూర్ జిల్లా ఎస్పి కె. సురేష్‌కుమార్ ఐపీఎస్ మరియు చంద్రాపూర్ జిల్లా ఎస్పి రవీంద్రసింగ్ పరదేశీ ఐపీఎస్ మంగళవారం చంద్రాపూర్ ఎస్పి కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.

# కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇంటింటికి చేరాలి

**- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పవార్ రామారావు పటేల్**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



కేంద్ర ప్రభుత్వ పథకాలు ఇంటింటికి చేరేవిధంగా ప్రతీ ఒక్కరు కృషిచేయాలని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పవార్ రామారావు పాటిల్ అన్నారు. బుధవారం రోజు ఇలేగాం గ్రామంలో భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరించిన అనంతరం గ్రామంలో నిర్వహించిన మహాజన సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పార్టీ కొరకు పనిచేసిన సీనియర్లందరినీ పార్టీ గుర్తిస్తుందని నరేంద్రమోడీ 9 సంవత్సరాల పాలన పూర్తిచేసుకున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నటువంటి ప్రజా ఆమోదిత సంక్షేమ పథకాలను ఇంటింటికి తిరుగుతూ వివరించడం జరిగిందన్నారు. వీరితోపాటు మిర్జాపూర్ ఎంపిటిసి రజాక్, సర్పంచ్ ముత్యం, ఎంపిటిసి సుభాష్, మాజీ సర్పంచ్ చక్రధర్ పటేల్, భారతీయ జనతాపార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బాలాజీ పటేల్, తాలోడ్ శ్రీనివాస్, తూమొల్ల దత్తు, పోతన్న, ఉప్పు రవీంధర్, కృష్ణమూర్తి(మాజీ ఎంపిటిసి), ప్రముఖ వ్యాపారవేత్త కృష్ణసేట్, బీజేపీ నాయకులు విఠల్, మాధవరావు, సాయినాథ్, శ్రీధర్ పటేల్, గ్రామ యువకులు పెద్దలు పాల్గొన్నారు.

# పార్‌పల్లిలో విలేజ్ బస్ ఆఫీసర్

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



రాష్ట్రవ్యాప్తంగా టిఎస్ ఆర్టీసీలో విలేజ్ బస్ ఆఫీసర్‌లను నియమించిన విషయం తెలిసిందే. బుధవారం రోజున పార్‌పెల్లి గ్రామంలో ఆ గ్రామానికి చెందిన విలేజ్ బస్ ఆఫీసర్ టివి రమణ గ్రామ సచివాలయంలో సభను ఏర్పాటుచేసి గ్రా మస్థులను పరి చయం చేసు కున్నారు. ఆర్టీ సీకి ప్రవేశపెడుతున్న వివిధ పథకాలను వివ రించి చె ప్పారు. ఆర్టీసీ బస్సులో ప్ర యాణం సురక్షితం, సుఖవంతం, ఆర్టీసీ బస్సులోనే ప్రయాణించాలని ఆయన కోరారు. వివిధ వ్యాపా రాల నిమిత్తం రోజు బస్సులో ప్రయాణిం చేవా రు. ప్రవేటు జాబులు చేసేవారు, పార్‌పెల్లి నుంచి నిర్మల్ వరకు రూట్‌పాస్ తీసుకోవాలని, కేవలం 20 రోజుల చార్జీ చెల్లించి 30 రోజులు ప్రయాణించవచ్చని కేవలం 1250 రూపాయలు చెల్లిస్తే 30 రోజులు పార్‌పెల్లి, నిర్మల్ ప్రయాణించవచ్చని ఆయన తెలిపారు. దివ్యాంగులకు 50 శాతం రాయితీతో కూడిన బస్‌పాస్‌లు తీసుకోవాలని, అవి అక్కడే ఇవ్వడం జరుగుతుందని, సదరన్ సర్టిఫికెట్, ఆధార్‌కార్డు తీసుకురావాలని ఆయన కోరారు. ఈ పాసు పొందిన వారు పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, డీలక్స్ బస్సులలో ఎక్కడి నుంచైనా ప్రయాణంలో 50 శాతం రాయితీతో కూడిన టికెట్ తీసుకోవచ్చని అన్నారు. అలాగే విద్యార్థులు 12 సంవత్సరాల వరకు బాలురకు, ఎస్ఎస్‌సి వరకు బాలికలకు గ్రామం నుంచి చదువుతున్న పాఠశాల వరకు 20 కి.మిల వరకు ఉచిత బస్‌పాస్‌లు కాలేజ్ వారికి ఏడవ తరగతి నుంచి 10వ తరగతఇ వరకు బాలురకు అందజేస్తామని, విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగిం చుకోవాలని అన్నారు. పెళ్లిళ్లకు, విహారయాత్రలకు ప్రైవేటు వారికంటే తక్కువ ధరకు బస్సులు ఇస్తామని ఆర్టీసీ బస్సులోనే ప్రయాణించాలని ఆయన పేర్కొన్నారు. బస్సులో ప్రయాణీకుల రద్దీ పెరిగితే మా పై అధికారులతో చెప్పి అదనంగా ట్రిప్పులు వేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీ నూకల రాజేంధర్, కారోబర్ నర్సయ్య, విడిసి సభ్యులు డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

# ఫిష్ మార్కెట్‌ను సందర్శించిన మున్సిపల్ చైర్మెన్ ఈశ్వర్

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ పట్టణం మదీనా కాలనీలో రూ. 1 కోటి వ్యయంతో నిర్మించిన ఫిష్ మార్కెట్‌ను బుధవారం మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్ బుధవారం రోజు పరిశీలించారు. మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి కృషితో 1 కోటి రూపాయల నిధులతో అన్ని హంగులతో నిర్మాణం చేసుకుని మంత్రిచే ప్రారంభించుకున్నామని అన్నారు. ఈద్ గాం వెళ్లే మార్గం భాగ్యనగర్ ప్రాంతంలో ప్రస్తుతం కొనసాగుతున్న చేపల మార్కెట్ నందు పర్యటించి ఇటీవల నూతనంగా నిర్మాణం చేసుకున్న చేపల మార్కెట్‌కు చేపల విక్రయదారులు అందరూ అక్కడే చేపలు విక్రయించుకోవాలని సూచించారు. గంగపుత్రులు ఎక్కువగా వీటిపైనే జీవనాధారం కొనసాగిస్తారని అన్నారు. ఆదివారం వరకు నూతనంగా నిర్మాణం చేసుకున్న చేపల మార్కెట్‌కఉ షిఫ్ట్ అవుతారని, ఈద్‌గాం వెళ్లే మార్గంలో ట్రాఫిక్ సమస్యలు ఉండబోవని, ప్రజలందరికీ చేపల అమ్మకందారులకు సౌకర్యవంతంగా ఉంటుందని తెలిపారు. మున్సిపల్ చైర్మెన్ వెంట సివిఎన్ రాజు, సానిటరీ ఇన్స్‌పెక్టర్ దేవిదాస్, టిపివో సుమలత, కౌన్సిలర్స్ రఫీ, ముజాయిద్ చౌస్, గంగపుత్ర సభ్యులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులుగా బరుపటి రమేష్

కడెం, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన కడెం మండలం కల్లెడ గ్రామానికి చెందిన బరుపటి రమేష్‌నఉ ఖానాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పొద్దుటూరి సతీష్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం మధ్యాహ్నం కడెం మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భగా నూతనంగా ఎన్నికైన కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం 12 సంవత్సరాల నుంచి పార్టీని బలోపేతమే లక్ష్యంగా పనిచేసినందుకు గాను తనకు ఈ పదవి రావడం జరిగిందన్నారు. ఈ పదవి తనకు మరింత బాధ్యతని పెంచిందని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం అందరం కలిసి కృషి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తరి శంకర్, ఎండి సలీమ్, రహీం, భూమన్న, అబ్దుల్ రహీమ్, అశోక్, నర్సయ్య, రాజమౌళి, సత్యం, తదితరులు పాల్గొన్నారు.

# ప్రొవిజనల్ లిస్ట్‌పై అభ్యంతరాలుంటే జూన్ 23లోగా తెలపాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

ఉద్యోగ నియామక ప్రొవిజనల్ లిస్ట్‌పై అభ్యంతరాలుంటే జూన్ 23లోగా తెలపాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. మహిళలు, పిల్లలు, వికలాంగులు, వయో వృద్ధుల శాఖ పెద్దపల్లి జిల్లా పరిధిలో గల మహిళా సాధికార డిస్ట్రిక్ట్ హాబ్‌లో ఒప్పంద ప్రాతిపదికన ఉద్యోగ నియామకానికి అర్హులైన మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరించి, పరిశీలించి ప్రొవిజనల్ లిస్ట్ తుది జాబితాను పెద్దపల్లి సైట్‌లో, అలాగే సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సముదాయం నోటీస్ బోర్డులో ప్రదర్శించడం జరిగిందని, ఆ జాబితాపై అభ్యంతరాలు ఏమైనా ఉంటే జూన్ 23లోగా సమీకీత జిల్లా కలెక్టరేట్‌లో రూం నెంబర్ 114లో గల జిల్లా సంక్షేమాధికారి కార్యాలయంలో సమర్పించాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్ ఆ ప్రకటనలో తెలిపారు

నిర్మల్ వార్త



# ప్రధాన మురికినీటి నాళాలను పరిశీలించిన మున్సిపల్ చైర్మెన్ ఈశ్వర్

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



వర్షాకాల నేపథ్యంలో నిర్మల్ పట్టణంలోని శివాజీచౌక్, శాస్త్రినగర్, బోయివాడ, కమల నగర్, ఈద్‌గాం, తదితర ప్రాంతాల్లో బుధవారం రోజు నిర్మల్ మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్ పర్యటించి మురికి నీటి నాళాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ ఈశ్వర్ మాట్లాడుతూ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ఆదేశానుసారం వర్షాకాల నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా భారీ మురుగు నీటి నాళాల పూడికతీత పనులు చేయడం జరుగుతుందన్నారు. నాళాల్లో చెత్తాచెదారం పిచ్చిమొక్కలు వంటివి ప్రవాహానికి అడ్డుగా వచ్చి మురుగు నీరు రోడ్లపై రాకుండా తగు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. కమీషనర్ సివి ఎన్ రాజు, ఏఈ హరిభూవన్, టిపి ఓ సుమలత, సానిటరీ ఇన్స్‌పెక్టర్ దేవిదాస్, కౌన్సిలర్లు , కో ఆప్షన్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న బొమ్మిడి మహేశ్వర్

కడెం, ప్రభాతవార్త :





దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని పిఎస్ లక్ష్మిసాగర్ ప్రధానోపాధ్యాయులు బొమ్మిడి మహేశ్వర్ ఉత్తమ ఉపాధ్యాయుని అవార్డునఉ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి, డిఈవో రవీందర్‌రెడ్డి చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. అలాగే అవార్డుతో పాటు మెమోంటోను బహుకరించి, శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బొమ్మిడి మహేశ్వర్‌ను వామన్‌రావు, డిఎల్ఎన్ చారి, కె.శ్రీనివాస్, యు.గంగారాం, సి.హెచ్.శ్రీనివాస్, ప్రేమ్‌దాస్, ఎం.బిక్షపతి నాయక్, వినోద్ వర్మ, కుర్ర శేఖర్, సత్తన్న, రమేష్‌లు అభినందించారు.

# అభయాంజనేయ ఆలయంలో భక్తుల ప్రత్యేక పూజలు

కడెం, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా బుధవారం నిర్మల్ జిల్లా కడెం మండలంలోని ధర్మాజిపేట్ శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కూచనపల్లి చిన్న నర్సయ్య వారిచే పూజలు నిర్వహింపచేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# యోగాతోనే ప్రతి ఒక్కరికి సంపూర్ణ ఆరోగ్యం

**-యోగా గురువు రమేష్**

మందమర్రి, ప్రభాతవార్త








యోగాతోనే ప్రతి ఒక్కరికి సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ప్రముఖ యోగా గురువు కొంపెల్లి రమేష్ తెలిపారు. బుధవారం ప్రపంచ యోగ దినోత్సవ సందర్భంగా ఏరియాలోని కెకె-5 గనిపై ఉద్యోగులకు నిర్వహించిన యోగ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతికి విరుద్ధంగా బొగ్గు బావులలో పనిచేస్తున్న సింగరేణి ఉద్యోగులు ఆరోగ్యం పై తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పరిమిత భోజనంతో పాటు మంచి నిద్రపోవడం అలవాటు చేసుకోవాలని తెలిపారు. ప్రతి రోజు ఎవరి సమయానుకూలంగా వారు ఉదయం లేదా సాయం కాలం వేళల్లో యోగా, ధాన్యం, వ్యాయామం వాకింగ్ లాంటి చేయడం వల్ల 100 సంవత్సరాలు సులువుగా జీవించే అవకాశాలు అధికంగా ఉంటాయి. అన్నారు. భూగర్భంలో పని చేస్తున్నందున గుట్కా, అంబారు, బీడ్, సిగరేట్, మద్యం లాంటి మత్తు పదార్థాల దూరంగా ఉండాలన్నారు. మంచి అలవాట్లు ఆరోగ్యానికి ఔషధంలా పని చేస్తాయని చెప్పారు. కోట్ల సంపదలు ఉన్న ఆరోగ్యంగా లేకపోతే అవి నిరుపయోగమే అన్నారు. వ్యాధుల బారిన పడి వైద్యశాలల చుట్టూ తిరిగే కన్నా అన్ని విటమిన్లతో కూడి నటువంటి పిర మిత భోజనం ఆరోగ్య సూత్రాలు పాటిం చడం మంచిదని తెలిపారు. సింగరేణి ఉద్యోగుల వారి కుటుంబ సభ్యుల ఆరోగ్యం కోసం యాజమాన్యం చేపడుతున్న చర్యలు అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం వివిధ యోగాసనాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ భూశం కరయ్య, రక్షణ అధికారి శ్రీకాంత్, సంక్షేమ అధికారి కార్తీక్, సీనియర్ అండర్ మేనేజర్లు జశ్వంత్, ఇంద్రసేనారెడ్డి, ఏఐటిసి నాయకులు కంది శ్రీనివాస్, వర్క్ మెయిన్ ఇన్స్పెక్టర్ తాళ్లపల్లి సారయ్య పాల్గొన్నారు.

## సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాలు

మందమర్రి, ప్రభాతవార్త





బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా సింగరేణిలో అంతర్జాతీయ యోగ దే కార్యక్రమాలను మందమర్రి ఏరియాలోని అన్ని గనులలో, డిపార్ట్మెంట్లో, యోగ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మందమర్రిలోని సిఐఎస్ఎఫ్ క్యాంపస్లో అంతర్జాతీయ యోగా కార్యక్రమాలను మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి.మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ మొదటగా అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు ఉద్యోగులకు అధికారులకు నాయకులకు ప్రజలకు తెలియజేశారు. అందరు కూడా ప్రతి రోజు ఒక గంట సమయాన్ని కేటాయించి యోగ చేసినట్లయితే మీ ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు. ప్రస్తుత కాలంలో ఆరోగ్యంగా ఉంటేనే ఇమ్యూనిటి పెరగ డంతో పాటు ఇన్ఫెక్షన్స్ కూడా రాకుండా ఆరోగ్యంగా ఉంటామన్నారు. కనుక ఉద్యోగులు ఆరోగ్యంగా ఉంటేనే సింగరేణి సంస్థ మూడు పువ్వులు, ఆరుకాయలగా ఉత్పత్తి ఉత్పాదకత, రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటుజియం రాజేశ్వర్ రెడ్డి, టిబిజికెఎస్ వైస్ ప్రెసిడెంట్ మేడిపల్లి సంపత్, ఏఐటియూసి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, సిఎంవోఏఐ అధ్యక్షులు కుర్మ రాజేందర్, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, నాయకులు బడికెల సంపత్, డివైఎం. మైత్రేయా బందు, జియం ఆఫీస్ హెచ్వోడిఎంఎస్ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## గూడెం శ్రీసత్యదేవుని సన్నిధిలో ఆధ్యాత్మిక దినోత్సవ వేడుకలు

దండేపల్లి, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా బుధవారం ఆధ్యాత్మిక దినోత్సవము సందర్భంగా మండలంలోని గూడెం శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానములో ప్రత్యేక పూజలు, కార్యక్రమాలు నిర్వహించారు. దేవాలయములకు ప్రత్యేక పూల దండలతో అలంకరణ చేశారు. ఉదయం ఆరుగంటల నుండి ఎనిమిది గంటల వరకు తెలంగాణ రాష్ట్ర సంక్షేమానికై ప్రధాన దేవాలయముతో పాటు అనుబంధ ఆలయములలో అభిషేకములు, విశేష పూజలు నిర్వహించారు. వేద పారాయణం, సుదర్శన హోమం, ఉచిత ప్రసాదము, బజన హరినామ సంకీర్తన తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంచిర్యాల శాసన సభ్యులు నడిపెల్లి దివా కర్ రావు, జిల్లా కలెక్టర్ బి.సంతోష్ దంపతులు, అదనపు కలెక్టర్ రాహుల్, ట్రైనీ కలెక్టర్ గౌతమి, తహసి ల్దార్ హనుమంత్ రావు, ఎంపిడివో తోట మోహన్ అధికారులు, ప్రజా ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.



## డోజర్ ట్రాక్టర్ను ఢీకొన్న ఆర్టీసీ బస్సు

**భూపాలపల్లి రూరల్, జూన్ 21, ప్రభాతవార్త**

భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని గణేష్ చౌక్ హనుమాన్ ఆలయం ఎదురుగా డోజర్ ట్రాక్టర్ను ఆర్టీసీ బస్సు ఢీకొంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..వరంగల్-1 డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు కాళేశ్వరం వైపు నుంచి భూపాలపల్లికి వస్తున్న క్రమంలో మార్గ మధ్యలో హనుమాన్ టెంపుల్ ఎదురుగా వెళ్తున్న భూపాలపల్లి మున్సిపల్కు చెందిన డోజర్ ట్రాక్టర్ను వెనుక నుంచి ఢీకొంది. ఈఘటనలో బస్సు ముందు భాగం ట్రాక్టర్ వెనుక భాగం ధ్వంసం అయింది. కానీ ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు. పెను ప్రమాదం తప్పింది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదంకు కారణమైన బస్సును స్టేషన్కు తరలించారు.

మంచిర్యాల వార్త

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

నస్పూర్, ప్రభాతవార్త



నస్పూర్ పట్టణంలోని శ్రీ రెయిన్ బో పాఠశాలలో బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు యోగాసనాలు సాధన చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రజని మాట్లాడుతూ విద్యార్థులకు యోగా విశిష్టతను తెలిపారు. గత 6సంవత్సరాలుగా విద్యార్థులు పాఠశాలలో యోగా సాధన చేస్తున్నట్లు తెలిపారు. యోగా శిక్షకురాలు రమ్య మాట్లాడుతూ యోగా శక్తివంతమైన మైండ్ ఫుట్ నెస్ సాధన అని, యోగాతో పిల్లలో ఏకాగ్రత పెరగడంతో పాటు శారీరక దృఢత్వం చేకూరుతుందని, ఒత్తిడి తగ్గి నూతనోత్సాహం కలుగుతుందన్నారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ అమన్ ప్రసాద్ యోగా శిక్షకురాలు రమ్యను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అర్చన, ప్రియంక, లత, జయరావు, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి పిఎస్ఆర్ ఆర్థిక సహాయం

దండేపల్లి, ప్రభాతవార్త



నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తుఆన్నరు మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేమ్సాగర్ రావు దండేపల్లి మండలం మామిడిపల్లి గ్రామానికి చెందిన నిరుపేద అయిన జిల్లపల్లి శ్రావణన ఇటీవల మృది చెందగా అతని భార్య, పిల్లలు ఆర్థికంగా ఇబ్బందిలో ఉన్న విషయం తెలుసుకున్న ఎఐసిసి మెంబర్ మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్సాగర్ రావు ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ నగదును ఆర్జిపిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గడ్డం త్రిమూర్తి బుధవారం ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బుఖ్య రవి, గొట్లా మహేందర్, జిల్లపల్లి బానుచందర్, కంది శంకర్, కుదురుపాక రాజన్న, కన్నం రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీచైతన్య పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమాలు

మందమర్రి, ప్రభాతవార్త



మందమర్రి పట్టణంలోని చైతన్య పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నవీన్ కుమార్, సంపత్ కుమార్, బ్రాంచ్ ఇంచార్జి రమేష్ బాబు, పి.ఈ.టి రమేష్, పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# కాగజ్‌నగర్‌లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త :





కాగజ్‌నగర్ పట్టణంలోని పటేల్‌గార్డెన్స్‌లో బుధవారం 9వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని భారత్ స్వాభిమాన్ -పతాంజలి యోగా పీఠం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ హరీష్‌బాబు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు రోజువారి కార్యక్రమంలో భాగంగా యోగా సాధన కూడా చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. తనువును, మనసును ఏకం ఏసి ఆరోగ్య సమస్యలు రాకుండా యోగ సాధన మనకు సహాయం పడుతుందని వారన్నారు. అనంతరం యోగా అభ్యాసనకులతో యోగా అభ్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొంగ సత్యనారాయణ, గోలెం వెంకటేష్, ఓబీసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పతాంజలి యోగా పీఠం యోగా గురువులు దాసరి వినోద్ గౌడ్, అశోక్ ఆర్యా, రవీందర్ గౌడ్, రంగస్వామి, సిందం శ్రీనివాస్, ఈర్ల విశ్వేశ్వర్‌రావు, వీరభద్రవారి, దెబ్బటి శ్రీనివాస్, కొండ తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుంది

## ఎమ్మెల్యే కోనేరు కోనప్ప

బెజ్జూర్ ,ప్రభాతవార్త :



బెజ్జూర్ మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం ఎమ్మెల్యే కోనేరు కోనప్ప పలు అభివృద్ధి పనులను ప్రారంభిం చారు. ఎల్కపల్లి, గబ్బాయి, గ్రామాల్లో మన ఊరు మన బడి కార్యక్రమంలో నవీకరించిన పాఠశాలలను ఎమ్మెల్యే ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఆయా గ్రామాల ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని అన్నారు. విద్యార్థుల భోజనాలకి సన్న బియ్యం, ఏకరూప దుస్తులను ,నోటుబుక్కులను అందిస్తుందని అంతేకాకుండా కేజి టు పిజి ఇంగ్లీష్ మాధ్యమంగా విద్యాబోధన సాగుతోందని తెలిపారు. నాణ్యమైన విద్యను అందించడం కోసం గురుకులాల సంఖ్యను పెంచిందని అన్నారు. పాపన్నపేట, బెజ్జూర్ జిల్లా పరిషత్ సెకండరి పాఠశాలల్లో స్మార్ట్ టీవీలను ప్రారంభించారు. సిద్దాపూర్, తలాయి, గ్రామాల్లో నూతన గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మండలంలోని అధికారులు, ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పద్మశాలీల యొక్క ఐక్యత అన్ని రంగాల్లో అభివృద్ధి కోసమే టీఆర్‌పిఎస్

## తెలంగాణ రాష్ట్ర పద్మశాలీ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు రామ శ్రీనివాస్

కాగజ్‌నగర్ టౌన్ ,ప్రభాతవార్త :




కాగజ్‌నగర్ పట్టణంలోని పద్మశాలీ సేవా సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర పద్మశాలీ సంఘం (టీఆర్‌పిఎస్-ఆర్ నం.98/2023) సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర పద్మశాలీ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు రామ శ్రీనివాస్ పాల్గొన్నారని పద్మశాలీ సేవా సంఘం అధ్యక్షుడు దాసరి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి కొంగ సంపత్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా రామ శ్రీనివాస్ మాట్లాడుతూ మన పద్మశాలీల యొక్క ఐక్యత అన్ని రంగాల్లో అభివృద్ధి కోసమే టీఆర్‌పిఎస్ అని గతంలో ఏనాడు లేని విధంగా అందరికి సభ్యత్వం అవకాశం ఉందన్నారు. ప్రతీ పద్మశాలీ ముద్దుబిడ్డ సభ్యత్వ నమోదు చేసుకోవాలని, రాష్ట్ర అధ్యక్షుని ఎన్నికల్లో తమ ఓటు హక్కుని వినియోగించుకోవాలని తెలిపారు. ప్రతీ జిల్లా, మండల, గ్రామ స్థాయిలో ఉన్న పద్మశాలీలందరూ కలిసి తమ ఓటు హక్కు ద్వారా రాష్ట్ర పద్మశాలీ సంఘం అధ్యక్షుడిని ఎన్నుకోవడం తెలంగాణ రాష్ట్ర పద్మశాలీ సంఘం టీఆర్‌పిఎస్‌తోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ బొద్దున బాపూజీ, జనరల్ సెక్రటరి శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు మల్లేశం, జనగాం జిల్లా అధ్యక్షుడు బాలరాజు,మంచిర్యాల జిల్లా కన్వీనర్ చిలకని సుదర్శన్, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షుడు చెన్నూరి అశోక్, సిర్పూర్ మండల అధ్యక్షుడు మోర సంపత్, కాగజ్‌నగర్ మండల అధ్యక్షుడు వంగరి ప్రవీణ్‌కుమార్‌తో పాటు ఆయా మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు, వార్డు ఇంచార్జిలు, పద్మశాలీ కుల ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదమని తెలిసిన పట్టించుకోరా..?

కౌటాల ,ప్రభాతవార్త :

మండల కేంద్రం నుండి మొగడ్ దగడ్ వెళ్లే రహదారిపై వారం రోజులుగా చెట్టు విరిగి ఉండడంతో అటుగా వెళ్లే వాహనదారులు భయంగా వెళ్లాల్సి వస్తుంది. ఎప్పుడు ఏమి జరుగుతుందో అని వాహనదారులు అంటున్నారు. మండల కేంద్రానికి ఇంత దగ్గర ఉన్న అధికారులకు కనబడటం లేదా అని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి రోడ్డుపై పడ్డ చెట్టును తొలగించాలని కోరుతున్నారు.



కుమురంభీం ఆసిఫాబాద్ వార్త

# రైతుబంధుకు దరఖాస్తు చేసుకోవాలి

సిర్పూర్ (టి),ప్రభాతవార్త :



సిర్పూర్ (టి) మండలంలోని రైతులు రైతుబంధుకు దరఖాస్తు చేసుకోవాలని ఏఈఓ కవిత అన్నారు. కొత్త పాసుబుక్కులు వచ్చిన రైతులు ఈనెల 16వ తేదీలోగా భూమి రిజిస్ట్రేషన్ అయినటువంటి రైతులందరూ రైతుబంధు పథకంకు అర్హులని అన్నారు. రైతుబంధుకు సంబంధించిన పట్టా పాసు బుక్ జిరాక్స్ ఆధార్ సేవింగ్ బ్యాంక్ అకౌంట్ దరఖాస్తు ఫారంతో కలిసి జిరాక్స్‌లను వ్యవసాయ కార్యాలయంలో ఇవ్వాలని ఏఈఓ కవిత తెలిపారు.

# రైతులకు సబ్సిడీ విత్తనాల పంపిణి

జైనూర్ ,ప్రభాతవార్త :



ప్రభుత్వం రైతులకు 100 శాతం సబ్సిడిపై మంజూరు చేసిన విత్తనాలను జంగాం క్లస్టర్ రైతులకు బుధవారం వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏఈఓ వినోద్ రైతులకు పంపిణి చేశారు. జంగాం క్లస్టర్ పరిధిలోని 10 గ్రామ పంచాయతీలకు చెందిన రైతులకు 8 కిలోలకు చెందిన 23 సోయాబిన్ బ్యాగులు, నాగులు కిలోలకు చెందిన 25 కంది శాంపుల్ డెమో విత్తన బ్యాగులు మంజూరు కాగా వాటిని పంపిణి చేశామని రైతులు తప్పకుండా తమ పంట పొలాలలో విత్తనాలు నాటి లబ్ది పొందాలని ఆమె కోరారు. ఈ పంపిణి కార్యక్రమంలో పలు గ్రామపంచాయతీలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

# విత్తన నమూనాల సేకరణ

కౌటాల ,ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని విత్తన మరియు ఎరువుల దుకాణాలను బుధవారం మండల వ్యవసాయ అధికారి పాలకుర్తి రాజేష్ తనిఖీ చేసి పత్తి విత్తనాల నమూనాలను సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఏ ఒక్క ఎరువుల మరియు విత్తన దుకాణదారులు నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మిన సహించేది లేదని అట్టి వారిపై పీడీ యాక్ట్ కేసులు నమోదు చేసి దుకాణాలను సీజ్ చేస్తామని అన్నారు. ప్రతీ యజమాని తప్పనిసరిగా స్టాక్ రిజిస్టర్, స్టాక్ బోర్డులు, ధరల పట్టికలు దుకాణాలలో రైతులకు కనపడేలా ఉండాలని సూచించారు.

# ఘనంగా యోగా దినోత్సవం

ఇనుగుర్తి, జూన్ 21, ప్రభాతవార్త

అంతర్జాతీయ యోగా దినోత్సవంను పురస్కరించుకుని మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో వ్యాయామ ఉపాధ్యాయులు రాజేందర్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా యోగా దినోత్సవం నిర్వహించారు.

# ఎంబీబీఎస్, ఐఐటీలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఘన సన్మానం

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



ఆదిలాబాద్ కేంద్రంలోని నూతన అంబేద్కర్ భవనంలో మాదిగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎంబీబీఎస్, ఐఐటీలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన కత్తిసాత్విక, సేర్ల నిహాల్ చైతన్య, సేర్ల నవనీత్, రొడ్డ జాహ్నవిలతో పాటు వారి తల్లిదండ్రులను సంఘం నాయకులు ఘనంగా సన్మానం చేశారు. మాదిగ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చందల రాజన్న మాట్లాడారు. ఎంబీబీఎస్, ఐఐటీలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించారు. శాలువా, మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటం, బొకెలతో విద్యార్థులను, వారిని ఇంతగా ప్రోత్సాహించిన వారి తల్లిదండ్రులను ఘనంగా సన్మానం చేశామన్నారు. భవిష్యత్తు తరాలకు ఆదర్శం అవుతూ, సమాజానికి సేవా చేయాలని సూచించారు. చదువు ఒక్కటే ఆయుధంగా చేసుకొని ప్రపంచంలో ఎవరు సంపాదించని డిగ్రీ పట్టాలను భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాబీఆర్ అంబేద్కర్ సంపాదించారన్నారు. ఈకార్యక్రమంలో మాదిగ సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు అలాలి అజయ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గాలిపల్లి నాగన్న, నాయకులు ఈర్ల దయాకర్, ఇజ్జగిరి సంజీవ్, ఏఎస్ రొడ్డ సాగర్, సేర్ల చిన్నయ్య, అట్లా అశోక్ పాల్గొన్నారు.

## యోగాన్ని మరింత మందికి అందించి ఆరోగ్యవంతంగా చేయడానికి కృషి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



తలమడుగు మండలంలోని అర్లి(కె) గ్రామానికి చెందిన బొండ్ల వెంకటస్వామి కవిత దంపతుల రెండవ కుమారుడు బోండ్ల భార్గవ్ ఆదిలాబాద్‌లో చదుదుకుంటూ కె.సంతోష్ యోగా మాస్టర్ దగ్గర యోగా నేర్చుకొని యోగా పోటీల్లో రాష్ట్రస్థాయిలో ఐదుసార్లు గోల్డ్ మోడల్ పథకాలు మూడుసార్లు బ్రోండ్ మెడల్స్ 12సార్లు రాష్ట్రస్థాయిలో పాల్గొని అందులో ఎనిమిది సార్లు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. అలాగే 36 నేషనల్ గేమ్స్ గుజరాత్‌లో జరిగిన పోటీలో తెలంగాణ స్టేట్ నుంచి రితమిక్ యోగాలో భార్గవ్, ప్రజ్యోత్ ఇద్దరూ సెలెక్ట్ కావడం జరిగింది. గత మూడు సంవత్సరాల నుంచి ఆదిలాబాద్‌లో యోగా క్లాసులు చెబుతూ ఇప్పుడు నిజామాబాద్‌లో తిరుమల కాలేజ్‌లో ఫిజియోథెరపీ విద్యాభ్యాసం చేస్తున్నారు. రానున్న రోజుల్లో యోగాన్ని మరింత మందికి అందించి ఆరోగ్యవంతంగా చేయడానికి నావంతు కృషి చేస్తానని భార్గవ్ పేర్కొన్నారు.

## ఘనంగా యోగా దినోత్సవం

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



తెలంగాణ ప్రభుత్వం ఆర్‌డీడీ వరంగల్ శ్రీ రవి నాయక్ ఆదేశాల మేరకు ఆయుష్ డిపార్ట్మెంట్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఇచ్చోడ సహకారంతో ఆయుష్ హెల్త్ అండ్ వెల్‌సెన్ సెంటరులో ఆయుర్వేద డాక్టర్ శ్రీకాంత్ యోగా దినోత్సవం బుధవారం 9వ అంతర్జాతీయ యోగా కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా యోగా గురు ఎం సూర్యప్రకాష్, స్కూల్ పిల్లలకు, ఏఎన్ఎం, ఆషాస్‌కు కామన్ యోగా ప్రోటోకాల్ ప్రకారం యోగా నేర్పించారు. అనంతరం యోగా గురు అండ్ ఆయుర్వేద డాక్టర్ శ్రీకాంత్ యోగా ముఖ్యమైన వాట గురించి క్లుప్తంగా జనాలకు వివరించారు. ఆయుష్ శాఖ ఆదిలాబాద్ తరపున యోగా సూర్య ప్రకాష్‌ను సన్మానించారు. ఈకార్యక్రమంలో ఆయుష్ సిబ్బంది అశోక్, పద్మ పాల్గొన్నారు.

## శాంతికేతన్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాన్ని యైటింక్లయిన్‌కాలనీలోని శాంతినికేతన్ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించారు. విద్యార్థినీ, విద్యార్థులకు యోగా ఆవశ్యకతను వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులకు యోగా ఆసనాలు వేయించారు. కార్యక్రమంలో సింగరేణి సేవా సమితి యోగా శిక్షకులు, పాఠశాల కరస్పాండెంట్ పి.పాపిరెడ్డి, ప్రిన్సిపాల్ వై.నాగశ్రీలక్ష్మి, ఉపాధ్యా యినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## యోగాతో మానసిక శారీరక సమస్యలు తొలగిపోతాయి

**- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సునీల్‌రెడ్డి**

మంథని - ప్రభాతవార్త



యోగా చేయటంతో వారిలోని మానసిక, శారీరక సమస్యలు తొలగిపోయి ప్రశాం తంగా జీవనం సాగించ వచ్చునని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చందు పట్ల సునీల్‌రెడ్డి అన్నారు. బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆయన స్థానిక జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో యోగాబాస్యం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగాను ప్రతి ఒక్కరు వారి దైనందిన జీవితంలో బాగంగా చేసుకోవాలన్నారు. ప్రతిరోజు యోగా చేయటంతో మానసిక సమస్యలు తొలగిపోతాయని ఆయన అన్నారు. వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరు యోగా చేయాలన్నారు. సనాతన ధర్మంలో యోగా అద్భుత సృష్టి అని భారతదేశ ప్రధాని ప్రపంచ దేశాలకు యోగా ప్రాముఖ్యతను తెలియపర్చారని ఆయన అన్నారు. మనదేశంలో పుట్టిన యోగా ప్రపంచం అంతా వ్యాపించటం మనదేశానికి గర్వకారణమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కోకన్వీనర్ నాంపల్లి రమేశ్, పట్టణ అద్యక్షుడు బూడిద తిరుపతి, ప్రధానకార్యదర్శి సబ్బని సంతోష్, నాయకులు భోగోజు శ్రీనివాస్, ఎడ్ల సదాశివ్, చిదురాల మధూకర్‌రెడ్డి, దాసరి శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో మానసిక ఒత్తిళ్లు దూరం

**- డాక్టర్ లెక్కల నగేష్**

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



యోగాతో మానసిక ఒత్తిళ్లు దూరమై ప్రశాంతత లభిస్తుందని వెలుగు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు లెక్కల నగేష్ అన్నారు. జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక పోస్టాఫీస్ కార్యాలయం ఆవరణలో యోగా శిక్షనను నగేష్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఈ సంవత్సరం యోగాను వసుదైక కుటుంబం అనే థీమ్‌తో నిర్వహించుకుంటున్నారని, ప్రజలు విద్యా పరంగా, వృత్తి పరంగా, కుటుంబ పరమైన, మానసిక ఒత్తిళ్లతో ఇబ్బంది పడుతున్నారని, ఆధునిక జీవన శైలి వ్యాధులకు మూలమని, వాటికి శాశ్వత పరిష్కారం యోగాతోనే సాధ్యమని, ప్రతీ ఒక్కరూ యోగాను జీవన శైలిలో భాగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో పోస్టల్ అధికారులు సబ్ డివిజనల్ ఇన్‌స్పెక్టర్ ఎ.మోహన్, రాజమౌళి, సిబ్బంది గణేష్, రవి, సుకుమారి, మూర్తి, సుల్తాన్, ననయ్య, సమ్మయ్య, భారతీయ తైలిక్ సాహు రాథోర్ మహాసభ సభ్యులు, తదితరులున్నారు.

ఆదిలాబాద్ వార్త
మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్

## నూతన సీఐగా చంద్రశేఖర్

### నేరడిగొండ పోలీసు స్టేషన్ తనిఖీ


నేరడిగొండ, ప్రభాతవార్త:



ఇచ్చోడ మండలానికి కొత్త సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా పెద్దపల్లి చంద్రశేఖర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇచ్చోడ సీఐగా బాధ్యతులు నిర్వహించిన నైలు భైంసాకు బదిలీ కాగా భైంసాలో సీఐగా విధులు నిర్వహించిన పెద్దపల్లి చంద్రశేఖర్ ఇచ్చోడ బదిలీపై రావడం జరిగింది. ఇచ్చోడ కార్యాలయానికి చేరుకొని బాధ్యతలు చేపట్టారు. అదే రోజున నేరడిగొండ మండల పోలీసు స్టేషన్‌ను తనిఖీ నిర్వహించి ఎస్సై సాయన్నను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా పెద్దపల్లి చంద్రశేఖర్ మాట్లాడుతూ శాంతిభద్రతల విషయంలో రాజీ లేకుండా పని చేస్తానని తెలిపారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

బోథ్, ప్రభాతవార్త:



మండలంలోని స్థానిక వేదం పాఠశాలలో బుధవారం అంతర్జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకొని యోగా విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. ఇందులో సూర్య నమస్కారం, వజ్రాసనం, శీరిశాసనం, స్తిరాశనం, చక్రాసనం తదితర యోగా ఆసనాలు విద్యార్థులతో వేయించడం జరిగింది. ఈసందర్భంగా వేదం స్కూల్ ప్రధానోపాధ్యాయులు సంతోష్ మాట్లాడారు. యోగాసనాల వల్ల ధ్యానం ఏకాగ్రత పెరిగి విద్యార్థులు చురుకుగా తయారు అవ్వడమే కాకుండా శారీరకంగా మానసికంగా ధృడంగా ఉంటారన్నారు. ఈకార్యక్రమంలో యోగా గురువు రాజేశ్వర్, కరాటే మాస్టర్ సంతోష్, పాఠశాల ఉపాధ్యాయునిలు ఉన్నారు.

## లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో ఆధ్యాత్మిక దినోత్సవం

జైనథ్, ప్రభాతవార్త:



మండలంలోని శ్రీలక్ష్మీ నారాయణ స్వామి దేవాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు భాగంగా ఆధ్యాత్మిక దినోత్సవం సందర్భంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మారిశెట్టి గోవర్ధన్, జడ్పీటీసీ తుమ్మల అరుంధతి, వెంకటరెడ్డి, గ్రామ సర్పంచ్ దుమాల దేవన్న, దేవాదాయ శాఖ చైర్మన్ పి. వెంకట్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ జక్కుల ఆడేల్లు, ఈవో పి.వామన్‌రావు, జైనథ్ మండల తహసీల్దార్ రాఘవేంద్రరావు, ఎంపీడీఓ గజానన్‌రావు, దేవాదాయ శాఖ సిబ్బంది పాల్గొని వారికి శాలువాలతో సన్మానించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా స్థానిక లక్ష్మీనారాయణ స్వామి ఆశీర్వచనాలు తీసుకొని ప్రజలంతా క్షేమంగా ఉండాలని ఆ యొక్క దేవుని ప్రార్థించారు.

# నియోజకవర్గంలో 56 దేవాలయాలకు ధూపదీప నైవేద్యాలు

**- రాజన్న ఆలయంలో ఆధ్యాత్మిక దినోత్సవం**

**-పాల్గొన్న ఎమ్మెల్యే రమేష్‌బాబు**

వేములవాడ, ప్రభాతవార్త :



నియోజకవర్గంలో ఇప్పటి వరకు 56 దేవాలయాలకు ధూప దీప నైవేద్యాలు జరుగుతున్నాయని వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారిని బుధవారం ఎమ్మెల్యే రమేష్‌బాబు దర్శించుకున్నారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, సీఎం కేసీఆర్ ఆరోగ్యంగా ఉండి రాష్ట్రానికి ఇంకా ఎన్నో సేవలు చేయాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ ఆధ్యాత్మిక దినోత్సవం సందర్భంగా అర్చకులకు ధూప దీప నైవేద్య ఆర్డర్ కాపీలను అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్, దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ఏర్పాటు అనంతరం అన్ని మతాల వారికి తగు ప్రాధాన్యత ఇస్తున్నారని ధూప దీప నైవేద్యం 6 వేల నుండి 10 వేల వరకు పెంచడం హర్షనీయమన్నారు. తెలంగాణ రాకముందు దేవాలయాలు ఎలా ఉండే నేడు ఎలా ఉన్నాయో గమనించాలన్నారు. మధ్య మానేరు నుండి 16 కోట్లకు గుడి చెరువుకు లిఫ్ట్ వేసుకున్నామని, 125 కోట్లతో చుట్టూ రింగ్ రోడ్డు వేసుకున్నామని పట్టణ వాసులకు మరియు భక్తులందరికీ ఉపయోగపడేలా చేశామని గుడికి సంబంధించిన 4 ఎకరాలు తీసుకొని 100 పడకల ఆసుపత్రి నిర్మించుకున్నామన్నారు. గుడి చెరువు పక్కన 30 ఎకరాలు దేవాలయానికి అప్పగించామని బద్దిపోచమ్మ తల్లి దేవాలయానికి 18 కోట్లతో ఒక ఎకరం స్థల సేకరణ చేశామని త్వరలోనే మంత్రి కేటీఆర్ బంగారం లాంటి బోనాల మండపం నిర్మాణానికి భూమిపూజ చేస్తారని, అలాగే శివార్చన చేసుకునే స్థలంలో శాశ్వత ప్రదర్శన వేదికను నిర్మించబోతున్నామని దానికి మంత్రి భూమిపూజ చేస్తారన్నారు. 100 కోట్ల పనులు ప్రారంభోత్సవాలు, భూమిపూజలు చేసుకోవడం జరుగుతుందని, ఇది ప్రతిపక్షాలకు కనబడడం లేదని అది వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. దేవాలయ అభివృద్ధికి నాలుగు వందల కోట్లు దేవాదాయశాఖ నుండే నిధులు మంజూరు కావాల్సిన అవసరం లేదని అన్ని శాఖల నుండి నిధులు మంజూరు అయ్యాయని పనులు పూర్తి అయ్యాయని మిగిలినవి ఇంకా పూర్తి కాబోతున్నాయన్నారు. అభివృద్ధిలో ఎవరూ నష్టపోకూడదనే ముఖ్య ఉద్దేశ్యంతో కొంత సమయం ఆలస్యమైనా వారితో చర్చించి వారిని ఒప్పించి అభివృద్ధిలో భాగస్వాములను చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ఒద్దినేని హరిచరణ్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, జడ్పీటీసీ మ్యాకల రవి, ఎంపిపి చంద్రయ్యగౌడ్, కౌన్సిలర్లు యాచమనేని శ్రీనివాసరావు, బింగి మహేష్, మారం కుమార్, సిరిగిరి చందు, పట్టణ అధ్యక్షులు పుల్కం రాజు, మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



అంతర్జాతీయ యోగా దినోత్సవ ఉత్సవం బుధవారం గంభీరావుపేట మండలంలో ఘనంగా జరిగాయి. మండల పరిధిలోని నాగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యోగా ఉత్సవం నిర్వహించారు. యోగా దినోత్సవం పురస్కరించుకుని పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థినిలు యోగా ఆసనాలు వేసి యోగా సాధన చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్కిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డిలతో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని పలు పాఠశాలలో యోగా దినోత్సవ ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు. పలు పాఠశాలలో నిర్వహించిన ఉత్సవాలలో ఆయా పాఠశాలల ప్రధానో పా ధ్యాయులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి

చందుర్తి, ప్రభాతవార్త :



తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి కార్యక్రమాన్ని చందుర్తి మండల కేంద్రంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. అమరవీరుల స్మారక స్థూపం వద్ద ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు జయశంకర్ ఎంతగానోకృషిచేశారన్నారు. తెలంగాణ రాష్ట్రం యొక్క ఆవశ్యకతను తెలంగాణ సమాజానికి తెలియజెప్పి నిధులు, నియామకాలు, నీళ్ల గురించి తెలంగాణ సమాజం నష్టపోయిన విషయాన్ని తెలియజేస్తూ తెలంగాణ రాష్ట్రం యొక్క ఆవశ్యకతను ఉవ్వెత్తున సాగడానికి కృషిచేసిన జయశంకర్ సేవలు మరువలేనివన్నారు. వారి ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరూ కంకణబద్ధులై ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట సర్పంచ్ దుమ్ము ఆనంద్, కోఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు మరాటి మల్లిక్, సింగిల్విండో డైరెక్టర్ మొగిలి రవి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిరికొండ మల్లయ్య, రైతు సమన్వయ కమిటీ కన్వీనర్ లింగాల మల్లయ్య, పోతరాజు తిరుపతి, రాజు, రవీందర్, శిలుముల గోపాలస్వామి, మర్రి రాములు, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో సంపూర్ణమైన ఆరోగ్యం

**- పద్మశ్రీ అవార్డు గ్రహీత కనకరాజు**

జైనూర్,ప్రభాతవార్త :



యోగా చేయడం వల్ల ఆరోగ్యకరంగా ఉంటామని పద్మశ్రీ అవార్డు గ్రహీత కనక రాజు అన్నారు. బుధవారం మండలంలోని మార్లవాయిలో దశాబ్ది తెలంగాణ రాష్ట్ర ఉత్సవాలు సందర్భంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు. యోగా దినోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని సర్పంచ్ కనక ప్రతిభ వెంకటేశ్వరరావు పలువుతో కలిసి యోగా విన్యాసాలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కనక ప్రతిభ వెంకటేశ్వరరావు, ఉప సర్పంచ్ సావిత్రి ధర్మేందర్, పంచాయతీ కార్యదర్శి డార్కు యూత్ సభ్యులు అంగన్వాడీ టీచర్, ఆశా వర్కర్లు ప్రజలు పాల్గొన్నారు.

## బాలికలు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి

**- ఎంపీపీ వంగ కరుణ, జడ్పీటీసీ విజయ**

**- గురుకుల పాఠశాలలో వాయిస్ ఫార్‌పై బాలికలకు శిక్షణ**

గంభీరావుపేట, ప్రభాతవార్త:

బాలికలు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని ఎంపీపీ వంగ కరుణ, జడ్పీటీసీ కొమిరిశెట్టి విజయలు పిలుపునిచ్చారు. సఖీ ఆధ్వర్యంలో వాయిస్ ఫార్‌పై బుధవారం గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలోని సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఒక్కరు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సిరిసిల్ల జిల్లా స్థాయిలోని ఐదు గురుకుల పాఠశాలలకు చెందిన ఒక్కొక్క పాఠశాలకు చెందిన 20 మంది బాలికలతో వంద మంది బాలికలతో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. బాలికలలో నాయకత్వ లక్షణాలు, నైపుణ్య సామర్థ్యం, జీవన నైపుణ్య లక్షణాలు, ఇంగ్లీష్ సామర్థ్యంలో మంచి పట్టు సాధించాలని, తదితర అంశాలపై శిక్షణ ద్వారా వివరించారు. పది రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నారు. కార్యక్రమంలో సఖీ కోఆర్డినేటర్ మేధా, నిఖి హగ్డే, సౌదా గిప్త, ప్రోగ్రాం అధికారి దీనిషా, కౌన్సిలింగ్ నిర్వాహకులు సౌదా, ప్రిన్సిపాల్ నిర్మలతో పాటు ఉపాధ్యాయ బృందం, బాలికలు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను అప్పగించిన ఈస్‌గాం పోలీసులు

కాగజ్‌నగర్ రూరల్ ,ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ మండలంలోని ఈస్‌గాం పోలీస్ స్టేషన్ పరిధిలోని తుంగమడుగు గ్రామానికి చెందిన కన్నవేణి వినోద్ రియల్ మీ సి33 మొబైల్ పోగొట్టుకోవడంతో రెండు రోజుల క్రితం ఈస్‌గాం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఐఎంఈఐ ఆధారంగా సెల్‌ఫోన్‌ను కనుగొని బుధవారం ఈస్‌గాం పోలీస్‌స్టేషన్‌లో వినోద్‌కు ఎస్ఐ జగదీష్ అందజేశారు. అదే విధంగా గన్నారంకు చెందిన సిండె శ్యామ్‌రావులను వ్యక్తి యొక్క సెల్‌ఫోన్ వీవో వి2111 పోగొట్టుకోగా నిమిషాల వ్యవధిలోనే ఈస్‌గాం ఎస్ఐ జగదీష్, పీసి నయిమ్‌లు సెల్‌ఫోన్‌ను కొనుగొని శ్యాంరావుకు అందజేశారు. పోయిన వెంటనే తమ మొబైల్‌ను కనుగొని తిరిగి అప్పగించిన పోలీసులకు బాధితులు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ జగదీష్ మాట్లాడుతూ మొబైల్ పోగొట్టుకున్న వారు లేదా దొంగిలించబడితే వెంటనే దగ్గర్లోని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే ఐఎంఈఐ ద్వారా కనుగొనడం జరుగుతుందని అన్నారు.

## నాపై చేసిన అసత్య ఆరోపణలు ఖండిస్తున్నాను

**-భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు దాసరి బానయ్య**

బెల్లంపల్లి, ప్రభాతవార్త



తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం బెల్లంపల్లి కమిటీలోని కొంతమంది సభ్యులు నాపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని చట్టపరమైన చర్యలు తీసుకుంటానని సంఘం అధ్యక్షుడు దాసరి బానయ్య తెలిపారు. ప్రతి నెల అమావాస్య రోజున భవన నిర్మాణ కార్మికులందరూ మీటింగు నిర్వహించుకుంటామని నాపై అసత్య ఆరోపణలు చేస్తున్న శంకర్, స్వామి, బాపు, రాజు అనే నలుగురు వ్యక్తులు భవన నిర్మాణ కార్మికులకు సంబంధించిన కార్డులు వారి వద్దనే ఉంటాయని ఇప్పటివరకు కార్మిక సంఘానికి ఎలాంటి లెక్కలు చెప్పకుండా తప్పించుకు తిరుగుతున్నారని నన్ను వ్యక్తిగతంగా అధికార పార్టీకి సంబంధించిన వ్యక్తిని అంటూన్నారని కార్మిక సంఘంలో పలు రకాలకు సంబంధాలు ఉండయని నాపై అసత్య ఆరోపణలు చేస్తున్న వ్యక్తులు ప్రతి నెల నిర్వహించే మీటింగ్‌కు వచ్చి లెక్కలు చెప్పాలని లేనియెడల చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అతను అన్నాడు.

## ధాన్యం కొనుగోళ్లలో అవకతవకలు

చందుర్తి, ప్రభాతవార్త :

చందుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామంలో ధాన్యం కొనుగోళ్లలో అవకతవకలు జరిగినట్లు దివాకర్ అనే యువకుడు తెలిపాడు. ఒక్కొక్క బస్తా 44 కిలోలకు తూకం వేసి రైతులకు 42 1/2 కిలోలకు మాత్రమే లెక్క కట్టి ఇవ్వడం ఎంతవరకు సమంజసం అన్నారు. ఇదిలా ఉండగా రైస్‌మిల్‌లో తరుగు పేరిట కట్ చేస్తున్నారని దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని గ్రామానికి చెందిన యువకుడు దివాకర్ ఆరోపించారు. ఒక్కొక్క బస్తా పైన రైతు కిలోన్నర నష్టపోతున్నాడని తెలిపారు. రైతుల నష్టంపై సింగిల్విండో కార్యాలయాన్ని ముట్టడిస్తామన్నారు

# ఏ.ఐ.ఎస్.బి 73వ వార్షికోత్సవాలను జయప్రదం చేయండి



బెల్లంపల్లి, ప్రభాతవార్త

అఖిల భారత విద్యార్థి బ్లాక్ ఏ.ఐ.ఎస్.బి(ఆల్ ఇండియా స్టూడెంట్ బ్లాక్) 73వ ఆవిర్భావ దినాన్ని పురస్క రించుకొని బుధవారం రోజున బెల్లంపల్లిలో వార్షికోత్స వాల పోస్టర్లను ఆవిష్క రించడం జరిగింది. ఈ సందర్భంగా ఏ.ఐ.ఎస్.బి జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లి సాగర్ యాదవ్ మాట్లాడుతూ ఏ.ఐ.ఎస్.బి గత 72 సంవత్స రాలుగా విద్యారంగ సమస్యల పరిష్కారానికై రాజీలేని పోరాటాలు చేపడుతూ దేవవ్యాప్తంగా సోషలిజం పీస్ ప్రోగ్రెస్ నినాదాలతో విద్యార్థులలో జాతీయ భావాలను పెంపొందిస్తూ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై 72సంవత్సరాల సుధీర్ఘ పోరాట ప్రయాణాన్ని కొనసాగిస్తూ 73వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఏ.ఐ.ఎస్.బి రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా 73వ వార్షికోత్స వాలు ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు. మరోవైపు రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తుందని ఆయన విమర్శించారు. ప్రభుత్వ అసమర్ధత విధానాల వల్ల విద్యారంగం సంక్షభంలో నెట్టివే యడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా సంవత్సరం ప్రారంభ మైనప్పటికి జిల్లాలో సకాలంలో పాఠ్యపుస్తకాలు అందక విద్యార్థులకు పూర్తిస్థాయి డ్రెస్సు లు లేక ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఇబ్బంది గురుతున్నారని అన్నారు. రాబోయే రోజులలో ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానలపై విద్యార్థి లోకం సంఘటితమై ఏ.ఐ.ఎస్.బి చేస్తున్న పోరాటాలలో భాగస్వాములవ్వాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మనోహర్, రాకేష్, రాజు, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## అడెల్లి పోచమ్మ దేవాలయ ఉత్తమ చైర్మెన్‌గా ఐటి చందు

**- కలెక్టర్ చేతులమీదుగా ప్రశంసాపత్రం అందుకున్న ఐటి చందు**

సారంగాపూర్, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలంలోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ అడెల్లి మహాపోచమ్మ ఆలయంలో బుధవారం ఆధ్యాత్మిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి అమ్మవారి సన్నిధిలో జరిగిన వేడుకల్లో పాల్గొని పోచమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ ఆలయాలను అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. అనంతరం ఆలయ పునర్నిర్మాణ పనులను పరిశీలించారు. ఉత్తమ ఆలయ చైర్మెన్‌గా అయిటి చందుకు ప్రశంసాపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జి మురళీధర్‌రెడ్డి, పార్టీ కన్వీనర్ మాధవరావు, మార్కెట్ చైర్మెన్ ఆశ్రిత శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మెన్ రాజ్ మహమ్మద్, గ్రామ సర్పంచ్ సుచరిత రాజేశ్వర్‌రావు, సుజాత నర్సారెడ్డి, డిఆర్‌డివో పిడి విజయలక్ష్మి, ఎంపిడివో సరోజ, ఎమ్మార్వో సంతోష్‌రెడ్డి, ఆలయ ఇంచార్జి రవికిషన్ గౌడ్, ఆలయ సిబ్బంది బీఆర్ఎస్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా ఓటరు జాబితాను రూపొందించాలి

**- ఆర్డీవో స్రవంతి**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



ఓటరు జాబితాను పారదర్శకంగా రూపొంది ంచుటకు చర్యలు తీసు కుంటున్నామని నిర్మల్ అసెంబ్లీ నియోజకవర్గ ఓటరు జాబితా నమోదు అధికారి బి.స్రవంతి అన్నారు. బుధవారం రోజు నిర్వహించిన అఖిలపక్ష రాజకీయ పార్టీ ప్రతినిధుల సమావేశంలో నిర్మల్ ఆర్డీవో స్రవంతి మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ ద్వారా వచ్చిన జాబితాలో ఉన్నటువంటి ఆరుకంటే ఎక్కువ ఓటర్లు ఉన్న ఇంటిని తనిఖీ చేసి వాటిలో ఏమైన ఇంటి నెంబర్‌లలో మార్పులు ఉంటే సరిచేయడం జరిగిందన్నారు. క్లైమ్స్, అబ్జెక్షన్స్ ఫారం 6,7,8 వాటి గురించి తెలియజేశారు. ఓటరు జాబితానఉ ఎటువంటి తప్పులు లేకుండా పారదర్శకంగా తయారుచేయుటకు అన్ని విధాలుగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ నియోజకవర్గ తహసిల్దార్‌లు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## యోగా దినోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే జోగురామన్న

ఆదిలాబాద్,ప్రభాతవార్త:



యోగాను నిత్య జీవితంలో భాగం చేసుకుంటే ఆరోగ్యకర జీవనం గడపవచ్చని ఎమ్మెల్యే జోగురామన్న అన్నారు. తొమ్మిదవ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని సంరక్షణ మానసిక దివ్యాంగుల ప్రత్యేక పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా స్థానికులు, విద్యార్థులతో కలిసి యోగా గురువుల సమక్షంలో యోగాసనాలు చేశారు. ఈమేరకు ఎమ్మెల్యే జోగురామన్న మాట్లాడుతూ యోగాను ప్రతి ఒక్కరూ నిత్యజీవితంలో భాగం చేసుకోవాలని, తద్వారా మానసికంగా ఎంతో ప్రశాంతత చేకూరుతుందన్నారు. సంరక్షణ మానసిక దివ్యాంగుల ప్రత్యేక పాఠశాల ఆవరణలో పిల్లలు ఆడుకోవడానికి వీలుగా షెడ్ ఏర్పాటుతో నీటి సౌకర్యం కల్పించేలా చూస్తామని హామీ ఇచ్చారు. అనంతరం యోగా ప్రాధాన్యతను అతిథులుగా వివరించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డిభోజారెడ్డి, నాయకులు మెట్టు ప్రహ్లాద్, రాంకుమార్ పాల్గొన్నారు.

## జయశంకర్ సార్ విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి కిరటం ప్రొఫెసర్ జయశంకర్ సార్ జన్మదిన పురస్కరించుకొని స్థానిక తెలంగాణ తల్లి చౌక్‌లో గల జై శంకర్ విగ్రహానికి ఎమ్మెల్యే జోగురామన్న పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే జోగురామన్న మాట్లాడుతూ మలిదశ తొలిదశ ఉద్యమంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ చేసిన పోరాట ప్రతిమ ద్వారా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకొని వారు కలలుగన్న పరిపాలన కొనసాగిస్తూ ముందుకు పోతున్నామన్నారు. అంతేకాకుండా నేడు జరిగే దశాబ్ది ఉత్సవాలు అన్ని సంఘాలు కులాలు కార్మిక కర్షక ఉద్యోగ ద్వారా సకల జనుల సమ్మె ఉద్యమ ఫలితం ప్రజలు ఆకాంక్షను నెరవేరుస్తూ సంక్షేమ పథకాలను అందిస్తూ భారతదేశంలోనే తెలంగాణ రాష్ట్రం ప్రత్యేక గుర్తింపు సాధిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, పట్టణ అధ్యక్షులు అజయ్ పాల్గొన్నారు.



## సీఎం కేసీఆర్ పాలనలో ఆలయాల మహర్దశ

**- ఎమ్మెల్యే ఆజ్మీర రేఖా శ్యామ్ నాయక్**

ఖానాపూర్, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్రంలో దేవాలయాలు, చర్చ్‌లు, మసీదుల అభివృద్ధికి సీఎం కేసీఆర్ ప్రత్యేకత చూపిస్తున్నారని ఎమ్మెల్యే ఆజ్మీర రేఖాశ్యామ్ నాయక్ అన్నారు. తెలంగాణ రాష్ట్రం వస్తే ఎం వస్తది అని చెప్పిన నోర్లు నేడు మూతపడ్డాయి అని, రాష్ట్రంలో పల్లెలు దేశానికి దక్సూచిగా అయ్యాయని అన్నారు. రాష్ట్రంలో దేవాలయాల అభివృద్ధికి గతంలో కంటే ఎక్కువ నిధులు కేటాయించి యాదగిరిగుట్ట లాంటి మహా దేవస్థానాన్ని తెలంగాణలో మరో తిరుపతిగా తీర్చిదిద్దారని అన్నారు. కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయానికి 600 కోట్లు మంజూరు చేశారని తెలిపారు. చర్చిలకు, మసీదులకు కూడా మరెన్నో నిధులు మంజూరు చేశారని అన్నారు. దేశంలో ఎక్కడ లేనివిధంగా ప్రార్ధన మందిరాలలో ఆలయాలలో పనిచేసే పూజారులకు గౌరవ వేతనం అందించడం గొప్ప విషయం అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ధి ఉత్సవంలో భాగంగా నేడు ఖానాపూర్ పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన ఉత్సవాల్లో పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నేడు దూపదీప నైవేద్యం పథకం కింద మంజూరైన జీవో కాపీని పూజారులకు అందించి శాలువతో సత్కరించారు. అనంతరం అయ్యగార్లు ఎమ్మెల్యేను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పట్టణ మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు, ఆలయ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నించే గొంతులను నొక్కేస్తున్నారు

**- ప్రజల కోసం కేసులకు భయపడం**

**- ఖానాపూర్ కోర్టుకు హాజరైన రమేష్ రాథోడ్**

ఖానాపూర్, ప్రభాతవార్త :



ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా, ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తుంటే, ప్రభుత్వం కేసులు పెట్టి కోర్టుల చుట్టూ తిప్పుతున్నారని, ఖానాపూర్ అసెంబ్లీ బీజేపీ నేత రమేష్ రాథోడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల కోసం ధర్నా చేసినందుకు రమేష్ రాథోడ్‌తో పాటు కడెం, ఖానాపూర్, దస్తురాబాద్ మండలాల బీజేపీ అధ్యక్షులతో పాటు 23 మంది సీనియర్ నాయకులపై కేసు నమోదైంది. వారందరితో కలిసి బుధవారం ఖానాపూర్ కోర్టుకు హాజరయ్యారు. ప్రజల కోసం ఎన్ని కేసులైన భరిస్తానని ఆయన పేర్కొన్నారు. బీజేపీ నాయకుల తరపున న్యాయవాదులు భాషెట్టి శివ, ఐదు వెంకటేష్‌లు కోర్టులో వాధించారు.

## అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

బేల, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ జిల్లా హాస్టల్ కన్వీనర్ మడవార్ హరీశ్‌రెడ్డి ఆరోపించారు. మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా, పుస్తకాలను విక్రయిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను దోచుకుంటున్నారన్నారు. ప్రయివేట్ పాఠశాలల్లో సరైన వసతులు కూడా లేవన్నారు. పాఠశాలలను జిల్లా విద్యాధికారి తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు రాజు, సాయి, రోహిత్, అశోక్, సూరజ్, సుదం పాల్గొన్నారు.